కె.వి.వి. సత్యనారాయణ రాజు

# వైషమ్యం



కోడలివైపు పురుగును చూసినట్టు చూస్తూ అందావిడ "నువ్వేం సాయంచేయనక్కర్లేదులే తల్లీ. దేముడి దయవల్ల నాకు కాళ్ళూ, చేతులూ యింకాసరిగానే వున్నాయి."

కృష్ణవేణి కళ్ళలో సుళ్ళు తిరిగాయి నీళ్ళు. "నే నేవన్నానత్తయ్యా!"

"నేవన్నానత్తల్లీ! మీ నాన్న కానుకలేవీ యివ్వలేక-పోయినా నెత్తిమీద నీళ్ళకుండ మాత్రం పెట్టి పంపించాడునిన్ను."

చల్లటిగాలి తగిలి మేఘాలు వర్షించినట్టుగా అత్తగారి వెచ్చటివిసుర్లకామె కళ్ళలో సుళ్ళు తిరుగుతోన్న నీరు ధారాపాతంగా కారడం ప్రారంభించింది.

"వెళ్ళు తల్లీ, వెళ్ళు. నీ గదిలో కూర్చో. నా ఎదురుగా కూర్చుని నా పనెందుకుపాడుచేస్తావు?"

చేసేదేమీలేక కన్నీళ్ళ నదిమిపెట్టి లోపలకు నడిచింది కృష్ణవేణి.

* * *

'ఏం వేణీ! అమ్మేమైనా అందా నిన్ను?' లాలనగా అడుగుతున్న భర్త పాదాలమీదవాలిపోయి వెక్కివెక్కి ఏడవసాగింది కృష్ణవేణి.

ఆమెను పైకి లేవనేత్తుతూ అన్నాడు సిద్ధార్థ "చిన్నప్పుడు మా యింటిపక్క నో అమ్మాయుండేది. నీలానే ఆ అమ్మాయి కూడా నల్లగా వుండేది. వాళ్ళమ్మ ఆ అమ్మాయినెప్పుడూ కసురుకుంటూ వుండేది. మా అమ్మ మాత్రం ఆ అమ్మాయిని దగ్గరకు చేరదీసి ఎంతో అనునయంగా లాలించి బుజ్జగించేది. నాకిప్పటికీ గుర్తే!

అటువంటిది మా అమ్మ యిప్పుడు నిన్నుచూసి సూటీపోటీ మాటలంటోందంటే నాకో విషయం స్ఫురిస్తోంది. సమస్య తమది కానపుడు ఎదుటివారిమీద ఎంతో జాలిచూపిస్తారు మనుషులు. తీరా విషయం తమవరకూ వచ్చేసరికి ఆ విశాలదృక్పథం అదృశ్యమైపోతుందికాబోలు!

స్వతహాగా తమవారిమీద తమకు మనసులో సానుభూతివున్నా, ఎదుటివారు తమను కూడా గేలిచేస్తారేమోననే భావంతో బాహాటంగా తమవారిని తామే అసహ్యించుకోవడం ప్రారంభిస్తారనుకుంటాను. మా అమ్మ కూడా అదే ఉద్దేశ్యంతో నిన్ను తరచూ ఈసడించుకుంటూ వుంటుందొచ్చు.

అందుకు నువ్వేమీ బాధపడకు' మా అమ్మ తరఫున నేను క్షమార్పణ కోరుకుంటున్నాను. నిన్నెప్పటికీ నేను ప్రేమగా చూసుకుంటాను. ఇది నా వాగ్దానం' లే... లేచి మొహం కడుక్కో. సినిమాకు వెళ్దాం చాలారోజులైంది చూసి.

"నాకు సినిమాలూ, షికార్లూ వద్దండీ. మీ సాన్నిధ్యంలో ఎప్పుడూ యిలాగేవుంటేచాలు" అందామని నోటి చివరివరకూ వచ్చినా, భర్త నొచ్చుకుంటాడేమోనని "అలాగేనండి అయిదు నిమిషాల్లో తయారౌతాను" అంటూ పెరట్లోకి నడిచింది కృష్ణవేణి.

చీర మార్చుకుని, ముస్తాబై భర్తతో కలిసి యింటిగేటు దాటేవరకూ ఆమె గుండెలు గుబగుబలాడుతూనేవున్నాయి. అత్తగారే సమయంలో తనమీద విరుచుకుపడుతుందోనని.

# శాపం – వరం

వీధి చివరివరకూ నడిచి రిక్షా ఎక్కినతర్వాతగానీ ఆమె మనసు కుదుటపడలేదు. రిక్షా కుదుపులకు ఆమె మనసు గాలిలో తేలియాడసాగింది. పచ్చని ఛాయతో, ఎంతో అందంగా, హుందాగా వుండే సిద్ధార్థకు తను భార్యకావడాన్ని మించిన విశేషమేముంటుందీ ప్రపంచంలో? అనిపించిందామెకు.

అతడు పెళ్ళిచూపులకు వచ్చిననాడు, అతడి స్ఫురద్రూపం చూసి తన కానందం కలగడానికి బదులు అంతులేని నైరాశ్యం కలిగింది. కొందముచ్చుల్లా వున్న పెళ్ళికొడుకులే గతంలో తన వంటి రంగును వంకగా పెట్టి తనను తిరస్కరించడం గుర్తుకు రావడంవల్లనే అతడిని చూడగానే అంత బాధగా మూలిగిందామె మనసు.

కానీ పెళ్ళిచూపులైన రెండురోజుల కతడు తమ యింటికివచ్చి – తనతడికి నచ్చాననీ, తన తల్లిదండ్రులను కూడా ఒప్పించాననీ చెప్పినపుడు – ఒహపట్టాన అతడి మాటల్ని నమ్మలేకపోయింది. అప్పటికీ తన కర్థంకాదు. తనలో ఏం చూసి అతడంతగా ఋష్టపడ్డాడో! తనూ అందరిలానే అతడిలో ఏదైనా లోపముండడంవల్లనే తనను చేసుకుందుకొప్పుకున్నాడా? అని ఆలోచించింది చాలాసార్లు, పెళ్ళికి ముందూ, తర్వాత కూడా!

కానీ ఈ రోజువరకూ అతడిలో ఎన్నదగిన లోపమేదీ తనకు కనిపించలేదు. ఎప్పటికీ కనిపించకూడదనే కోరుకుంటోందికూడా! రిక్షా థియేటర్ ముందు ఆగడంతో ఆమె ఆలోచనలకంతరాయం కలిగింది. "దిగువేణీ" అంటూ చేతినందించి చిన్న పాపాయిని దింపినట్టు, తను దిగేందుకతడు సహాయపడుతోంటే మనసుపులకరిస్తోండగా, సిగ్గుపడుతూ, చీర కుచ్చిళ్ళనెత్తి పట్టుకొని రిక్షాలోంచి దిగిందామె.

సినిమా విడుదలై చాలా రోజులైందేమో! అంతగా జనం లేరు థియేటర్ ఆవరణలో. ఎందుకో బుకింగ్ ముందున్న జనం తమవైపే చూస్తున్నట్టుగా అనిపించిందామెకు.

ఆ ఊహ మనసులోకి వచ్చినవెంటనే హఠాత్తుగా ఆమె మొహం మ్లానమైంది. అంతవరకూ అతడితో సమానంగా పక్కనే నడుస్తున్నదల్లా అప్రయత్నంగానే వెనుకబడిందామె.

తనూ నడక వేగం తగ్గించి "నేను మరీ వేగంగా నడుస్తున్నానా?" అంటూ, ఆమె చేయందుకొని ముందుకు నడిచాడు సిద్ధార్థ. మరింతగా ముడుచుకుపోయిందామె.


భర్త టిక్కెట్ల కోసం క్యూలో నిలబడినపుడేం చేయాలో తెలియక దిక్కులు చూస్తూ ఇబ్బందిగా నిలబడింది కృష్ణవేణి. పదడుగుల దూరంలో నిలబడిన ఇద్దరు యువకులు తన వైపే చూస్తూ ఏదో మాట్లాడుకోవడాన్ని గమనించిన ఆమెకు ఒళ్ళంతా చిరు చెమటలు పట్టడంతో వెంటనే తల మరో వైపుకు తిప్పుకుంది.

ఈసారి... రంగుల చీరల్లో మెరిసిపోతూ హొయలొలకబోస్తూ నిలబడి తమలో తామే నవ్వుకుంటోన్న ఇద్దరు ముగ్గురాడవాళ్ళు ఆమెవైపే చూస్తూ కనబడి ఆమె మానసిక స్థితిని మరింత దిగజార్చారు. తల ఎటూ తిప్పే సాహసం చేయలేక మెడవంచి, తన కాలి వేళ్ళు చూసుకుంటూ గడిపిందామె భర్త తన వద్దకు వచ్చేటంతవరకూ.

అయిదు నిముషాల్లో టిక్కెట్లు తీసుకొని వచ్చాడు సిద్ధార్థ. అతడు పక్కనలేని ఆ అయిదు నిముషాలూ అయిదు యుగాలుగా గడిచాయామెకు.

"కూల్‌డ్రింక్స్ తాగుదామా!!" అని సిద్ధార్థ ఎంతో ప్రేమగా అడిగినా ఆ విషయం పట్టించుకోకుండా, "పదండి, లోపలకు వెడదాం." అందామె. తన మనసులోని అలజడిని కప్పిపుచ్చుకుందుకు ప్రయత్నిస్తూ.

హాలులోకి వెళ్ళికూర్చున్న పది నిముషాలకు సినిమా ప్రారంభమైంది. థియేటర్‌లోని లైట్లార్పి, సినిమా ప్రారంభించేంత వరకూ చిత్రవధ ననుభవించిందామె. తన మొహం సాధ్యమైనంత వరకూ పక్క వారికి కనబడకుండా ఉండేలా ఎడమ



# "ఏయ్! మైఖ్!

## నీకెవరంటే యిష్టం!!

"పాప్" మ్యూజిక్ లవర్స్‌కి మైఖేల్ జాక్సన్ పేరు జున్ను ముక్కలాంటిది!

మైఖేల్ గొంతెత్తితే చాలు అతని అభిమానులు శివమెత్తిపోతారు!

"ఏయ్ మైఖ్! వాట్స్ (గేట్ మాన్ యూ ఆర్" అంటూ పిచ్చెత్తిపోతారు.

అతనిష్టాయిష్టాలివ్వా వుంటాయ్!

– నీకు "బ్యాడ్" (BAD) అంటే యిష్టమేనా?

– ఓ యా! నాకు "బాడ్" (లేటెస్ట్ హిట్ పాటలు యివే) అంటే చాలా యిష్టం కాని ఓ మాట చెప్పనా? తృప్తిలేని మనిషిని నేను – యింకామంచి పాటలు పాడతాను.

– నీకిష్టమయిన గీతాలేంటి మైఖ్!

– దర్టీ దయానా, మ్యాన్ యిన్ ది లిథర్‌లు నాకిష్టం అయితే నాకు "బాడ్" మరీ యిష్టం.

– పాటలు సంగీతం అంటే యిష్టం సరే! యింకా ఏమిటి ఏమిటి యిష్టం?

– అంతా యీ మూజిక్‌లో నే గడిచిపోతుంది – కాని పాటలు రాయాలన్నది నా సరదా. యిక మిగతా ఆటలంటే నో "థికింగ్" "నో థిమ్" కూడా.

– నీకు తెల్సిన హాలీవుడ్ స్టార్స్ ఎవరు గురూ?

– బాబోయ్! చాలామంది వున్నారు – ఎలిజబెత్‌టేలర్, లిజా మిన్నెల్లి, (బూక్‌షీల్డ్స్) లాంటి ఎందరో) ఎరుగుదును.

– "క్లాసికల్" యిష్టమేనా?

– ఓ యస్ క్లాసికల్ యిష్టమే.... అన్ని రకాల మ్యూజిక్ నాకు ఆనందాన్నిస్తుంది.

– రాక్ అండ్ రోల్ మాటేమిటి?

– వో యమ్మో! నాకు ఆ డామ్ అంటే రాక్ అంటే మహా యిది. అతనికి నేను ఫోన్ ఫ్రెండ్‌ని. అతను (డమ్ము వాయిస్తూ.... ఉమ్మ్... గొప్పగా వుంటుంది.

– ముందు ఎవరెవరితో నువ్వు నటించాలనుకుంటున్నావు మైక్.

– నేను బార్బారా స్ట్రీసాండ్‌తో నటించాలని ఉవ్విళ్ళూరుతున్నాను. ఆవిడ పాటలంటే నాకు చాలా యిష్టం.

– ప్రయాణాలంటే యిష్టమేనా?

– చాలా యిష్టం – నా యిష్టం వచ్చినట్లు నేను పిచ్చిగా (డయివింగ్ చేస్తూపోతే – ఎక్కడికైనా ఎగిరి వెళ్ళాను అంటే నాకో సొంత జెట్ విమానం వుంది బ్రదర్! అదీ సంగతి!

☆☆☆

అరచేతిని పూర్తిగా చెంపకాన్చి. మరోచేత్తో కర్చీఫ్‌ను మాటి మాటికీ మొహం మీద రుద్దుకుంటూ కాలక్షేపం చేసిందామె.

ఇంటర్వెల్ అయ్యేంత వరకూ కాస్త విశ్రాంతిగా గడిపిన కృష్ణవేణికి – ఇంటర్వెల్‌లో తిరిగి థియేటర్‌లో లైట్లు వెలగడంతో నీరసం తిరిగి ఆవరించింది దానికితోడు సిద్ధార్థ లేచి బయటకు వెళ్ళడంతో మరింతగా కుంచించుకు పోయింది

సిద్ధార్థ బయటకు వెళ్ళేటంత వరకూ అతడినే చూస్తూ ఉండిపోయిందామె అంతలో "నల్ల బంగారం రోయ్!" అనే మాటలు వినబడి వెనక్కి తిరిగి చూసింది వెనక సీట్లో జీన్స్‌లో ఉన్న ఇద్దరు యువకులామెకు కనిపించారు గిరుక్కున తలతిప్పుకుందామె

"ఫర్వాలేదురోయ్. కళగానే ఉంది. రంగంటే లేదుగానీ. అచ్చమైన ఆడదానిలానే ఉంది" అన్నాడో యువకుడు వెనుకనుంచి రెండు చెవులూ మూసుకుందామె. ఇంకా ఎటువంటి మాటలు వినవలసి వస్తుందోనని

బయట నుంచి సిద్ధార్థ వచ్చి రాగానే. "ఇంటి కెళ్ళిపోదామండీ. నాకు తలనొప్పి విపరీతంగా వస్తోంది" అంటూ అతడి సమాధానం కోసం ఎదురు చూడకుండా సీట్లోనుంచి లేచి నిలబడిందామె

* * * * * * *

[illegible] ఆలాగే [illegible]ఏమిటి" [illegible] [illegible] సిద్ధార్థ ఆఫీస్ [illegible] [illegible] పుట్టిన రోజు సందర్భంగా సాయంత్రం పార్టీకి వెళ్ళాలని ఉదయం ఆఫీస్‌కు వెడుతూ చెప్పి వెళ్ళాడు సిద్ధార్థ ఆమెతో

సాదారణంగా పేరంటాలకు వెళ్ళాలన్నా, పార్టీలకు హాజరు కావాలన్నా మగవారికంటే ఆడవారే ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు ఎంతో ఖరీదుపెట్టి కొనుక్కున్న చీరల్నీ, విలువైన నగల్నీ, తమ అలంకరణలోని ప్రత్యేకతను నలుగురి ముందూ వ్యక్తపరిచేందుకే మాత్రం అవకాశం దొరికినా అంత తేలిగ్గా వదులుకోరు ఆడవాళ్ళు.

కానీ కృష్ణవేణి పరిస్థితి వేఱు!! ఆ విషయం సిద్ధార్థకూ తెలుసు. కానీ ఆమెను తరచూ బయట తిప్పటంలో అతడి ఉద్దేశం కూడా వేఱు

నలుగురిలో తిరగడం మొదట్లో ఇబ్బందిగా ఉన్నా, క్రమేణా, తనలో వాన్ని మరిచిపోయి అందరిలా ఉండగలిగే అలవాటు నామె సంతరించుకుంటుందని అతడి ఆశ.

భర్త మనసును కష్ట పెట్టడం ఇష్టం లేక, అతడు ఎంపిక చేసిన దుస్తుల్నీ, నగలనూ ధరించి అతడితో బయలుదేరిందామె. ఎలిమెంటరీ స్కూలు స్థాయి నుంచి కాలేజీ వరకూ ఆమె అవమానాలనే ఎదుర్కొంది అందరూ ఎగతాళి చేసే రంగును తనవంటికి పూసిన దేవుణ్ణామె ఎన్నోసార్లు నిందించుకుంది మనసులో రంగువల్ల జనించిన ఆత్మ న్యూనతాభావం రోజు రోజుకూ పెరుగుతోంతే తప్ప తగ్గుముఖం పట్టడంలేదామెలో

వారిద్దరూ సిద్ధార్థ కొలీగ్ ఇంటికి చేరుకునేసరికి, చాలా మంది అప్పటికేవచ్చి ఉన్నారు గుండె దిటవు పరచుకొని లోపలకు నడిచిందామె భర్తతో లోకంలోని ఐశ్వర్యమంతా ఆ గదిలోనే ఉన్నట్టుగా ఉందక్కడి వాతావరణం.

ఆడవాళ్ళ పక్కవారి చీరలనూ, నగలనూ పరిశీలించడంలో చాలాహడావుడిగా ఉన్నారు కృష్ణవేణి వారిమధ్యకు చేరుకోవడంతో అందరి చూపులూ ఆమె పైన పడ్డాయి. సంతలో బేరం చేసే పశువును పరీక్షించినట్టుగా ఆమె ప్రతి అవయవాన్నీ కళ్ళతో సర్వే చేశారు.

కొందరాడవాళ్ళు చనువుగా ఆమె చీరకొంగు అందుకొని, నాణ్యాన్ని పరీక్షిస్తే మరికొందరు తమ చూపుల నామె చెవులకూ, మెడకూ ఉన్న ఆభరణాల మీద కేంద్రీకరించారు కృష్ణవేణి కాపరిస్థితి ఎంతో ఇబ్బందికరంగా ఉంది. ఒక్కరూ ఆప్యాయంగా తనను పలకరించరేం? అనుకుందామె.

ఇంతలో సిద్ధార్థ కొలీగ్ భార్య ఆమె వద్దకు వచ్చి, "నమస్తే!! నా పేరు మాధవి. మీ పెళ్ళికి రాలేక పోయాం. అయినా ఎంతో అభిమానంతో మా అమ్మాయి పుట్టినరోజుకు వచ్చారు. నాకెంతో సంతోషంగా ఉంది" అంటూ ఆమె చేయందుకుంది.

అంత ఆప్యాయంగా తనను పలకరించిన వారంతవరకూ కనబడక పోవడంతో, ఆనందంతో ఆమె మనసు పులకరించింది.

"మీ అమ్మాయిని చూపించరూ" అందామె అప్రయత్నంగా. పది మందిలో మనసారా నోరువిప్పి మాట్లాడడం అదే మొదటిసారామెకు.

"రండి... పాపను చూద్దురుగాని" అంటూ ముందుకు నడిచింది మాధవి. ఆమె వెనకే నడిచిన

# శాపం – వరం

కృష్ణవేణికి నాలుగడుగులు ముందుకు వేశాక వెనుక నుంచి మాటలు వినిపించాయి.

"ఈవిడగారికి బొగ్గు ముక్కేగానీ మనమెవరమూ నచ్చలేదు కాబోలు..."

"అంతేలే... దాని కూతురూ మసిబొగ్గులానే ఉందికదా?? అందుకనే ఈవిడంతగా నచ్చి ఉంటుంది..."

వెనుదిరిగి, ఆ మాటలన్న వారిని చూద్దామనే కోరిక నతి కష్టం మీద అపు చేసుకుని ముందుకు నడిచింది కృష్ణవేణి.

"చిన్న కుర్చీలో ఒద్దికగా కూర్చొని ముచ్చటగా ఉందో పాపాయి చామన ఛాయగా ఉన్నా ఎంతో అందంగా ముద్దులొలికిస్తూ ఉందాపాప.

పాలు తాగే పసి పిల్లను గురించే అంత అనాగరికంగా వ్యాఖ్యానించిన వాళ్ళు, తనను సంస్కారహీనంగా వ్యాఖ్యానించడంలో ఏమీ వింతలేదనిపించిందామెకు. ఎందుకో అలా అనుకోగానే ఆమె మనసు తేలికపడింది.

ఇన్నాళ్ళూ- నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించే మనుషుల మాటలకు విలువిచ్చి తనను తాను కించ పరచుకున్నందుకు తన మీద తనకే కోపం వచ్చిందామెకు.

ఇంటికి తిరిగొచ్చాక అందామె భర్తతో – "ఇంత కాలంగా నాలో ఉన్న ఆత్మన్యూనతాభావం ఈ రోజుతో పూర్తిగా అంతరించి పోయింది. అయినా నా మనసులో ఎప్పట్నుంచో ఉన్న అనుమానం ఇంకా తీరలేదు. నిజానికా అనుమానం తీరకపోయినా ఇప్పుడొచ్చిన నష్టమేమీ లేదు. కానీ ఆ విషయం కూడా తెల్సుకుంటే నాకెంతో తృప్తిగా ఉంటుంది. అడగమంటారా??"

మురిపెంగా అడుగుతోన్న భార్యవైపు ముచ్చటగా చూస్తూ – "నువ్వడగబోయేదేమిటో నాకు తెలుసు నేను కూడా ఆ విషయం ఎప్పట్నుంచో నీకు చెప్పాలనే అనుకుంటున్నాను." అని చెప్పసాగాడు సిద్ధార్థ.

* * * * * * *

ఆఫీసుకు టైమ్ కావడంతో వడివడిగా నడుస్తున్నాడతడు. ఆఫీస్ ఇంటికి దగ్గర కావడంతో రోజూ అతడు నడిచే వెడతాడు. ఆ రోజూ ఎప్పటిలానే జనసమ్మర్దంగా ఉన్న ఆ రోడ్డు మీద. హడావుడిగా నడుస్తోన్న మనుషుల్నీ, మనుషుల మధ్య కలిసిపోయి అటూ ఇటూ తిరుగుతోన్న జంతువుల్నీ తప్పించుకుంటూ నడుస్తున్నాడతను.

ఆదివారం బజారులో నడుస్తోండగా జరిగిందో సంఘటన. ఆ పరిసరాల్లో తిరుగాడే మదించిన ఆబోతు ఒకటి ఉన్నట్టుండి రోడ్డు కటువైపు నుంచి ఇటువైపు దూసుకొచ్చింది.

రోడ్డు కిటువైపు ఉన్న మావుళ్ళమ్మ గుడికెదురుగా ఉన్న పళ్ళదుకాణాల వద్ద, వచ్చే పోయే జనంతో ఎప్పుడూ తూడతొక్కిడిగా. హడావుడిగా ఉంటుంది. ఆ రోజు.. ఎవరో భక్తురాలు తినిపారవేసిన అరటిపండు తొక్కల్ని తినేందుకు. ఆ వైపుకు వచ్చిందో ఆబోతు.

ఆబోతు అరటిపండు తొక్కల్నందుకునేలోగా రోడ్డు కడ్డంగా ఉన్న అయిదారేళ్ళ కుర్రవాడొకడు దాని కాళ్ళ క్రిందపడి కెవ్వుమని అరిచి, దిక్కులు పిక్కటిల్లేలా ఏడవసాగాడు.


హడావుడిగా నడుస్తోన్న జనం ఆ అరుపులకు తమ దృష్టి నటుసారించి మరుక్షణంలో అంతా ఆ పసివాడి చుట్టూ మూగారు. ఆ కుర్రవాడి కాళ్ళు రెండూ బాగా నలిగిపోయి రక్తం ధారకట్టి రోడ్డు మీద ప్రవహిస్తోంది.

బాధతో విలవిల్లాడుతున్నాడా కుర్రవాడు చుట్టూ ఉన్న జనంలో కొంత మంది ఆవేశపడి ఆబోతును కొట్టే ప్రయత్నంలో పడ్డారు. మరి కొంతమంది, ఆ కుర్రవాడిమీదుగా వంగి, ఏ మేరకు గాయాలయ్యాయో, అని చూస్తున్నారు.

అంతా 'అయ్యో, అయ్యో' అని అరుస్తున్నారే తప్ప, ఒక్కరూ ఆ కుర్రవాడి బాధను ఉపశమింప జేసే ప్రయత్నం చేసేందుకు ముందుకు రాలేదు ప్రతివారూ, ఆ కుర్రవాడి తాలూకు వారెవరైనా ముందుకొస్తారేమోనని చూస్తున్నారు అలాగే అయిదు నిముషాలు గడిచాయి.

ఈలోగా ఒక యువతి ఆ గుంపులోకి జొరబడింది. నేలమీద పడిఉన్న కుర్రవాడిని రెండు చేతులతోనూ భుజాల మీదికెత్తుకుంది. ఇంతలో ఆ గుంపులో ఎవరో అన్నారు, "మరీ అంత నిర్లక్ష్యమేవిటమ్మా. పిల్లాడినంత అజాగ్రత్తగా వదిలేస్తే ఎలా"

ఆమె సమాధానం చెప్పకుండా గుంపును తప్పించుకొని ముందుకు నడిచింది. అప్పుడా గుంపులోని వారు కొందరామె ననుసరించారు




అతడు కూడా వారి వెనకగా నడిచాడు. వడివడిగా నడిచి దగ్గర్లో ఉన్న ఒక హాస్పిటల్‌కు చేరుకుందామె. అప్పటికే చాలామంది తిరుగుముఖం పట్టారు.

అతడు కూడా తేలికపడిన మనసుతో ఆఫీస్‌వైపు నడిచాడు.

* * * * * * *

అంత వరకూ చెప్పి ఆగాడు సిద్ధార్థ.

"అరే.. సరిగ్గా నాకెదురైన అనుభవంలానే ఉందేవిటి?" ఆశ్చర్యంగా భర్తవైపు చూస్తూ అంది కృష్ణవేణి.

"అవును వేణీ. ఆ రోజు నువ్వా కుర్రాడి నెత్తుకొని హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళినపుడు నీవెనుకగా నడిచిన వాళ్ళలో నేనూ ఉన్నాను. అందరిలానే నేను కూడా నువ్వా కుర్రవాడి తాలూకు మనిషివనే అనుకున్నాను...." అని ఆగాడు సిద్ధార్థ.

ఆసక్తిగా భర్త కళ్ళలోకి చూసింది కృష్ణవేణి.

"... కానీ తర్వాత ఆరాతీస్తే తెలిసింది నాకు. నీకా కుర్రాడేమీ కాడనీ, కేవలం మానవతా దృష్టితో, ఆ రోజు నువ్వో ఇంటర్వ్యూకు వెళ్ళవలసి ఉన్నా కూడా ఆ విషయాన్ని విస్మరించి ఆ కుర్రవాడిని హాస్పిటల్‌కు తీసుకుని వెళ్ళి అతడి ప్రాణాన్ని కాపాడావని. నీలో సౌందర్యాన్ని ఆ నాడే చూసాను నేను.

ఎదుటివారి దైన్యస్థితిని చూసి చాలామంది జాలిపడతారు. కానీ అలా జాలిపడే వాళ్ళలో నీలాంటి బహుకొద్ది మంది మాత్రమే తమ జాలికి అర్థం ఉందని నిరూపించగలరు.

పై చర్మం వలిచి వరుసగా నిలబెడితే మనుషులందరూ ఒకే రంగులో ఉంటారు. ఆ మాత్రం దానికి నలుపూ, తెలుపూ అని పేరెందుకు పెడతారో నాకర్థం కాదు. సంసారాలు సజావుగా జరగడానికి కావల్సింది అందచందాలు కాదు. కరుణను మించిన సౌందర్యంలేదు. అందుకే నిన్ను కోరి నా దాన్ని చేసుకున్నాను." అన్నాడు సిద్ధార్థ ప్రేమగా భార్యవైపు చూస్తూ.

ఆనంద పారవశ్యంతో భర్త కళ్ళలోకి చూస్తూ అనుకుంది కృష్ణవేణి– 'మంచి మనసుతో ఒకరికి సహాయం చేస్తే మనకూ మంచే జరుగుతుందని పెద్దలనడలో అర్థం ఇదే కాబోలు! ఆ రోజు తనాదుకున్న కుర్రవాడు తనకూ, సిద్ధార్థకూ ఏమీ కాడు. కానీ తామిద్దరూ జీవితాంతం కలిసి ఉండడానికి కారణభూతుడయ్యాడు. ఇది కాకతాళీయమా?? భగవత్ప్రేరకమా?

తనవంటి రంగు తనకు శాపమని భ్రమ పడిందిన్నాళ్ళూ. కానీ తనలోని జాలిగుణం ఆ శాపాన్ని వరంగా మార్చింది. సాటివారి పట్ల మమతానురాగాలు ప్రదర్శించే వ్యక్తుల నెంతటి శాపాలూ ఏమీ చేయలేక పోగా, అవే శాపాలు వారిపట్ల వరంగా మారతాయనడానికింతకంటే నిదర్శనమేం కావాలి??